సూర్య


# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా సూపరిండెంట్ శివ దయాల్.





**రామయంపేట,అక్టోబర్ 15 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా సూపరిండెంట్ డాక్టర్ శివ దయాల్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా శివదయాల్ మాట్లాడుతూ.. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఓపి వివరాలు, ఐపి వివరాలు ల్యాబ్లో ఎన్ని రక్త పరీక్షలు జరుగుతున్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నామని తెలిపారు.అలాగే ఆసుపత్రిలో మందుల సరఫరా విషయంలో ఆయన పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. ఆస్పత్రిలో పోస్టుమార్టం ఎన్ని అవుతున్నాయి.ఏ విధంగా చేస్తున్నారన్న వివరాలు అడిగి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా ఆసుపత్రిలో డాక్టర్లు నర్సులు డ్యూటీలు ఎలా నిర్వహిస్తున్నారని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో జనవరి ఫిబ్రవరి నెల వరకు పూర్తిస్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేసే ప్రక్రియ చేపడతామని ఆయన తెలిపారు.ప్రజలకు అవసరమయ్యే వైద్యం అందించాలని ఆయన తెలియపరచారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం.

**రామాయంపేట,అక్టోబర్ 15 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిద్దిపేట చౌరస్తా కార్నర్ వద్ద ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో నరేంద్రమోడీ నాయకత్వాన కొనసాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్మికులు, కర్షకులు,యువకులు,మహిళలు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత నమోదు చేసుకుంటున్నారని తెలిపారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి పార్టీ అభివృద్ధి చెందుతుందని తెలిపారు.దేశంలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో అగ్రగామిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.పార్టీ సభ్యత్వ నమోదు కోసం ఫోన్ లో ఓటిపి నంబర్ చెప్పి సభ్యత్వ నమోదు కోసం ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారని ఆయన వెల్లడించారు.దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొంటున్న యువతకు ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు



మెదక్ జిల్లా బిజెపి ఇన్చార్జి మురళీధర్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.శ్రీనివాస్, ఎంఎల్ఎన్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు భానుచందర్, పట్టణ బిజెపి సీనియర్ నాయకులు శంకర్ గౌడ్,ఓబీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చింతల శేఖర్,రాష్ట్ర నాయకులు వెలుముల సిద్ధరాములు,ప్రధాన కార్యదర్శి శీలం అవినాష్ రెడ్డి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకులు దామోదర్ రావు,మహిళా మోర్చా నాయకురాలు లావణ్య ,సందీప్,నితిన్, కనకరాజు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిత్విక్ కాలనీవాసుల బాధలను పట్టించుకునే నాధుడే లేడా.?





**వర్షం పడితే ఇండ్ల వాకిళ్ల ముందు నిలుస్తున్న నీరు..**
**రోడ్లన్నీ బుడదమయం కావడంతో చిన్నపిల్లలు ఆడుకోవడానికి ఇబ్బందులు..**

**శంకర్ పల్లి,అక్టోబర్ 15 (సూర్యరేఖ)** శంకర్ పల్లి పట్టణంలోని 12వ వార్డులోని రిత్విక్ కాలనీవాసులు చినుకు పడితే రోడ్లు బుడదమయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కాలనీలో సుమారు 65 ఇండ్లు ఉన్నాయి.250 వరకు ప్రజలు నివసిస్తున్నారు.ప్రతి సంవత్సరం లక్షల రూపాయలలో ఇంటి పనులు చెల్లిస్తున్నారు.వర్షం పడితే కాలనీ రోడ్లు బురద మయంగా మారుతున్నాయి.దీంతో ఆ బురదలో నుంచి నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇండ్ల ముందు అడుగు మేర మీరు నిలవడంతో చిన్నపిల్లలు ఆడుకోలేకపోతున్నారు. మా అవస్థలు మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో కాలనీలో పర్యటించి చూశారని కాలనీవాసులు తెలిపారు.సెప్టెంబర్ ఆరవ తేదీన వీరంతా కాలనీలో పర్యటించారని ఇళ్ళ ముందు నిలుచున్న నీటిని, బురదను పరిశీలించారని వారు తెలిపారు.త్వరలోనే ఇండ్ల ముందు నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై మొరం వేయిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు.ఈ హామీ ఇచ్చి రెండు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు మున్సిపల్ వారు తమ కాలనీ రోడ్లపై మొరం వేయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వర్షానికి రోడ్లపై నీరు నిరుస్తాయని, బురదమయంగా మారుతాయని వారు చెప్పారు.వెంటనే మున్సిపల్ చైర్ పర్సన్,కమిషనర్ చొరవ తీసుకొని రోడ్లపై మొరం పోయించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**ప్రజా సమస్యల పరిష్కరించే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలి ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని**



**మహానంది అక్టోబర్ 15 (నంది పత్రిక):-** ప్రజా ప్రతినిధులు,అధికారులు పరస్పర సహకార సమన్వయంతో మహానంది మండలం అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో మహమ్మద్ దౌలా ఆధ్వర్యంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలు చదివి తినిపించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దేశ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం,మిస్సైల్ మ్యాన్,భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మండల సర్వసభ్య సమావేశంలో 2 నిముషాలు మౌనం పాటిస్తూ నివాళులర్పించారు.మహనీయుని జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దయకమన్నారు.ఆయన జన్మదినోత్సవాన్ని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారన్నారు.ప్రజా రాష్ట్రపతిగా గుర్తింపు పొంది,విద్యార్థులకు భవిష్యత్తుకు అనేక రకాలుగా కృషి చేస్తారని అన్నారు.వర్షాకాలం సందర్భంగా పారిశుద్ధంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వం ద్వారా మంజూరై అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ అధికారులు గ్రామాల్లో తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలన్నారు. మహానంది మండలంలోని రహదారుల వెంట ఉన్న ముళ్ళ పొదలను తొలగించాలని జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి కోరారు.మహానంది మండలంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం మహానంది నంద్యాల రహదారి,వివిధ గ్రామాల్లో రోడ్డుకి ఇరువైపులా చెట్లు వేపుగా పెరిగి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు ఉన్నాయన్నారు.ఏదైనా ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలని కోరారు.ఎంపీడీవో మాట్లాడుతూ మహబూబ్ దౌలా మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన ప్రతి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు.ఏ శాఖ అధికారి ఆ శాఖకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.పరిష్కారం కానీ వాటిని తమ దృష్టికి తీసుకొస్తే ప్రజా ప్రతినిధుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ముఖ్యంగా గ్రామాల్లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు జరుగుతున్న సందర్భంగా గ్రామాల అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.సమావేశలకు వచ్చామా పోయామా అనే విధంగా ఉండకుండా ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి నాగేంద్రుడు,ఎంఈఓ రామసుబ్బయ్య,ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత,డాక్టర్ భగవాన్ దాస్,వివిధ శాఖల మండల అధికారులు,పంచాయతీ సెక్రెటరీలు,సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి భరోసా 'సీఎం సహాయనిధి'



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్15(సూర్యరేఖ)** పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంతి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు.మంగళవారం యాచారం మండలంలోని మల్కిష్గూడ గ్రామానికి చెందిన రామకృష్ణ రూ. 45వేలు,జంగయ్య రూ.3వేలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని అన్నారు.తమ ప్రభుత్వం బడుగు,బలహీనవర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీర యాదమ్మ శేఖర్, వరికుప్పల యాదయ్య,బోడ మధు,దేరంగుల పాండు,బాధిత కుటుంబాలు ఇతరులు పాల్గొన్నారు

## మందుబాబులకు అడ్డగా మారిన హైస్కూల్



**నిజాంపేట,అక్టోబర్15(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో మద్యం బాబులు వీరంగం సృష్టించారు.దసరా సెలవుల నేపథ్యంలో 14 రోజులు స్కూలు కు సెలవులు రావడంతో గుర్తుతెలియని దుండగులు క్లాస్ రూమ్ తాళాలు పగలగొట్టి ఫర్నిచర్, ఫ్యాన్లు,ధ్వంసం చేసి బీరు బాటిల్ పగలగొట్టడం జరిగిందని ప్రధానోపాధ్యాయు రాలు జ్ఞానమాల తెలిపారు.స్కూలుకి ప్రహరీ గోడ లేకపోవడంతో మందు బాబులకు అడ్డగా మారిందన్నారు.ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి హైస్కూల్ కు ప్రహరీ కూడా నిర్మించేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.అలాగే ప్రైమర్ స్కూల్ లో గుర్తుతెలియని దుండగులు టీవీని అపహరించడం జరిగింది.

## ఇందిరమ్మ కమిటీలు నిరుపేదలకు వరం..

**కాంగ్రెస్ యువజన నాయకుడు రామచందర్ నాయక్..**



**నిజాంపేట,అక్టోబర్15(సూర్యరేఖ)** ఇందిరమ్మ గ్రామ కమిటీలు నిరుపేదలకు వరమని నిజాంపేట మండల కాంగ్రెస్ యువజన నాయకులు రామచందర్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో ఇందిరమ్మ గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో 5 చొప్పున కమిటీ సభ్యులు ఎంపిక చేసుకుని గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నారు.ఇంద్రమ్మ కమిటీని గ్రామంలోని కమిటీ సభ్యులు గ్రామస్తులు సద్వినియం చేసుకోవాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ అని కొనియాడారు.

## నస్కల్ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ



**నిజాంపేట,అక్టోబర్15(సూర్యరేఖ)**మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ఇందిరమ్మ కమిటీని వేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి లక్ష్మాగౌడ్ లింగాగౌడ ఆధ్వర్యంలో ఎంపిక చేసి ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందించారు. ఈ కమిటీలో అన్ని కులాలకు అవకాశం కల్పిస్తూ కమిటీని తీర్మానం చేయడం జరిగింది.కమిటీలో ఎంపికైన వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ మాపై నమ్మకం ఉంచి మాకు ఇందిరమ్మ కమిటీల అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఏ కార్యక్రమాలు చేపట్టిన కర్తవ్యం నెరవేరుస్తామని అన్నారు. కమిటీ సభ్యులు కొమ్మాట పుష్పలత, మంగలి జ్యోతి,మెట్టు వెంకట్,మన్నె జలంధర్, మహమ్మద్ షానమద్ ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో కుమ్మట దేవరాజు,సాకలి రవి,మంగళ దేవరాజు,భూమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గ పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్..

**కామారెడ్డి,అక్టోబర్ 15( సూర్యరేఖ)** ఎల్లారెడ్డి నియోజకవర్గం అర్గొండ గ్రామానికి చెందిన సిందుజకి ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యులు వెల్లడించారు.ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న సిందుజా కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా మదన్ మోహన్ వెంటనే స్పందించి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం రూ.2,50 లక్షలు ఎల్ఓసి ఇవ్వడం జరిగింది.

